## అన్నదాత లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా వెంకటస్వామి

ఖానపూర్, ఏప్రిల్ 11 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ అన్నదాత లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు శుక్రవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాదుల వెంకటస్వామి, కార్యదర్శిగా రాచమొల్ల రాజశేఖర్, కోశాధికారిగా పీసర రాంచందర్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా క్యాబినేట్ కార్యదర్శి మార వేణి రాజన్న తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్ర మాలు విస్తృతం చేయాలని నూతన కార్యవర్గానికి సుచిం చారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, సుదర్శన్, సంజీవ్‌రావు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 11 : జాతీయ ఆరోగ్య మిషన్ కార్య క్రమంలో భాగంగా స్టాఫ్‌నర్స్, డీపీవో, ఎంపీహెచ్‌ఏ, ఏఎ న్ఎం, డీఈవో కమ్ అకౌంటెంట్, మెడికల్ ఆఫీసర్, రిఫ్రిజిరే టర్ మెకానిక్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించనున్నట్లు జిల్లా వైద్యారోగ్య అధికారి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ ఈ నెల 17వ తేదీన జిల్లా వైద్యా ధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

## ఇందిరాపార్కు ధర్నాను విజయవంతం చేయండి

కుంటాల, ఏప్రిల్ 11 : విద్యారంగ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చేయనున్నట్లు ఎస్‌జీటీయూ జిల్లా అధ్యక్షుడు తాటి గంగాదాస్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కుంటాలలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 13న తలపెట్టిన ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తరలివచ్చి విజ యవంతం చేయాలని కోరారు.

## లంబాడీ సంఘానికి రాజీనామా

కడెం, ఏప్రిల్ 11 : లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్యా రాజేశ్‌నాయక్ ఆ సంఘానికి రాజీ నామా చేసినట్లు శుక్రవారం ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపా ధ్యాయ ఉద్యోగ సంఘంలో చురుకుగా ఉండడంతో లంబాడీ హక్కుల పోరాట సమితికి రాజీనామా చేసినట్లు తెలిపారు. కుల సంఘం రాజీనామా పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్‌కి అందించినట్లు తెలిపారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ముథోల్, ఏప్రిల్ 11 : నిర్మల్ జిల్లా ముథోల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ముథోల్, తానూర్ మండలాలకు సంబంధించిన 63 మంది లబ్ధిదారు లకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ముథోల్, తానూర్ తహసీల్దార్లు శ్రీకాంత్, లింగమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

## వీసీకి వినతి

బాసర, ఏప్రిల్ 11 : ఆర్జీయూకేటీలో ఉపాధ్యాయ ఉద్యో గుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్జీయూకేటీ వీసీ ప్రొఫెసర్ గోవ ర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నంబర్ 21 రద్దు చేయాలని కోరుతూ, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ సర్వీసులను క్రమబద్ధీకరించిన అనంతరమే రెగ్యూలర్ నోటిఫికేషన్‌కు వెళ్లాలని వీసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లుగా తెలిపారు. ఇక్కడ సభ్యులు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ మధుసూదన్, శ్రీధర్, హరికృష్ణ ఉన్నారు.

## డీటీవోను కలిసిన డిపో మేనేజర్



డీటీవోకు పూల మొక్క అందజేస్తున్న డిపో మేనేజర్

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 11 : నిర్మల్ జిల్లా రవాణా శాఖ అధికారి ఇటీవల నిర్మల్ డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన పండరి శుక్రవారం డీటీవో కార్యాలయంలో డీటీవో దుర్గాప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ నెల 6వ తేదీన భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణంలో ఉపయోగించిన ముత్యాల తలంబ్రాలను ఆయనకు అందజేశారు. డీఎం వెంట అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, నవీన్ ఉన్నారు.

## కార్మిక శాఖ భవన నిర్మాణానికి భూమిపూజ

ఎదులాపురం, ఏప్రిల్ 11 :ఆదిలాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ వద్ద రూ.25 లక్షలతో చేపడుతున్న కార్మిక శాఖ భవన నిర్మా ణానికి శుక్రవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు, బీజేపీ నాయకులు, మేస్త్రీ సంఘం అధ్యక్షుడు బండారి పోశన్న పాల్గొన్నారు.

## టీజీఎన్పీడీసీఎల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

ఎదులాపురం, ఏప్రిల్ 11 : ఐఫోన్ (ఐఓఎస్) వినియో గించే విద్యుత్ వినియోగదారులకు టీజీఎన్పీడీఎసీఎల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని ఆదిలాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ జేఆర్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలి పారు. విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించ డంలో భాగంగా సాంకేతికంగా మరిన్ని అంశాలు జోడించడం జరిగిందని పేర్కొన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం 20 ఫీచర్లతో కూడిన యాప్ సేవలు అందిస్తున్నామని పేర్కొ న్నారు. ఇక నుంచి ఐఫోన్ (ఐవోయస్) ఉపయోగించే విని యోగదారులు తమ నెల వారి విద్యుత్ బిల్లులు ఐఫోన్ నుంచి చెల్లించవచ్చని సూచించారు.

## మండే ఎండలైనా.. చేను పనులు తప్పవు..



యాపల్‌గూడలో మండుటెండలో జొన్న తీస్తున్న మహిళాకూలీలు

ఒక వైపు ఎండల తీవ్రతకు జనం ఉదయం నుంచి సాయంత్రం 5 వరకు బయటకు వెళ్లడానికి జంకుతున్నారు. అయితే ఎండయినా వానయినా అన్నదాత , కూలీలకు పనులు తప్పవు . ఆదిలాబాద్ సమీపంలోని యాపల్‌గూడ శివారులో జొన్న చేనులో రైతులు, మహిళా కూలీలు తమ పని ధ్యాసలో ఎండనే మరిచిపోయారు. అలాగే తలమడుగు మండలం దేవాపూర్ శివారులో వేరు శనగ చేనులో భీంపూర్ మండలం గుంజాల కూలీలు పనులు చేసుకుంటున్నారు. బతుకుదెరువుకు ఎండలను లెక్కచేస్తే ఎలా అని రైతు కూలీలు అంటున్నారు.

- ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, ఏప్రిల్ 11




పార్‌పల్లిలో తెరువని పల్లె దవాఖాన

# తెరుచుకోని పల్లె దవాఖానలు

- వైద్య సిబ్బంది ఇలా ఉంటే సేవలు ఎలా..

లక్ష్మణచాంద, ఏప్రిల్ 11: నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పని చేయాల్సి ఉంది. మండల వైద్యాధికారి ప్రత్యూష శుక్రవారం ఉదయం 9.25 గంటలకు దవాఖానకు చేరుకోగా ఒక్కో వైద్య సిబ్బంది 10 గంటల వరకు హాజరయ్యారు. సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందించాల్సిన వైద్య సిబ్బంది మధ్యాహ్నం వరకు కూడా పూర్తిగా విధులు నిర్వహించ లేదని మండల ప్రజలు వాపోతున్నారు. వైద్య సిబ్బంది సరియైన సమయ పాలన పాటించకపోవడంతో వైద్య సేవల కోసం వచ్చిన రోగులు వెనుదిరిగిపోతున్నారు. అలాగే మండలంలోని మల్లాపూర్, పార్‌పల్లి గ్రామాల్లో పల్లె దవాఖానలు తెరుచుకోలేదు. వైద్య సేవల కోసం వచ్చిన రోగులు వెనుతిరిగారు. డాక్టర్లు ఎప్పుడు వస్తారో లేదో అంటు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సరియైన వైద్య సేవలు అందించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



లక్ష్మణచాందలో డాక్టర్ రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీ




మల్లాపూర్‌లో తెరువని పల్లె దవాఖాన

# వక్ఫ్‌బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలి




ఎదులాపురం: కేఆర్‌కేకాలనీలోని మసీద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

ఎదులాపురం, ఏప్రిల్ 11 : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కన్వీనర్ ఎంఏ గౌస్ అన్నారు. వక్స్ బిల్లు ఆమోదాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ కలెక్టర్ చౌరస్తాలోని ఖిజ్ర మసీదు ఎదుట ఆందోళన చేపట్టారు. వక్స్ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చేతికి నల్ల బ్యాడ్జిలు ధరించి కేంద్రం తీరును ఎండగట్టారు. కార్యక్రమంలో మసీద్ ఖిజ్ర అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, ఉమ్మిద్ ఫౌండేషన్ అధ్యక్షుడు అబ్దుల అజీజ్, జమియతుల్ ఉల్మా ప్రతినిధులు మహిమూద్ మదని, అఫ్రోజ్ పాల్గొన్నారు.

### సుభాష్‌నగర్, కేఆర్‌కే కాలనీలో..

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు బిల్లును ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని సుభాష్‌న గర్, కేఆర్‌కే కాలనీలో మక్కా మసీద్ వద్ద ముస్లింలు నల్లబ్యా డ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సుబాష్‌నగర్‌కు చెందిన యువకులు మహ్మద్ ఆయాన్, అమ్జత్‌ఖాన్, తోఫిక్, రజాక్, కేఆర్‌కే మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ అజర్ అలీ, ప్రధానకార్యదర్శి అబ్దుల్ రషీద్, కోశాధికారి తౌఫిక్, మౌలానా ఫిరోజ్, ఇమామ్ సాహబ్, సయ్యద్ జుబైర్, మౌజాన్ సాహబ్, షేక్ ఆరిఫ్, డాక్టర్ ఫరీద్ పాల్గొన్నారు.

బేల, ఏప్రిల్ 11: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం బేలలోని మదీన మసీద్ ఆవరణలో ముస్లింలు నిరసన తెలిపారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం యువకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో మసీద్ ఆవరణలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మౌలానా నియజ్ ఉజుద్దీన్, మైనార్టీ కమిటీ సభ్యులు ఏజాజ్, ఫేజుల్లఖాన్, సాదిక్ పాల్గొన్నారు.

తానూర్, ఏప్రిల్ 11 : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని శుక్రవారం నిర్మల్ జిల్లా తానూర్‌లో ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు రఫిక్‌ఖాన్, నాయకులు అక్బర్‌ఖాన్, షాన్వాజ్‌ఖాన్, అబ్దుల్ రమామాన్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## 50 ఏళ్ల తర్వాత కలిసిన బాల్యమిత్రులు



సిర్గాపూర్‌లోని తోటలో కలిసిన పూర్వ విద్యార్థులు

దిలావర్‌పూర్, ఏప్రిల్ 11: నిజామాబాద్ జిల్లా దూదిగాం సీఎస్ఐ మిషనరి పాఠశాలలో 1975 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు శుక్రవారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్ పరిసర ప్రాంతంలో ఉన్న ఓ తోటలో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.ఆ పాఠశాలలో చదువుకున్న సహచర మిత్రులు మరణించగా వారి జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. కార్యక్రమంలో మునిగెల సూర్యం, రమాదేవి, స్వర్ణ, రాజేశ్వర, తార, బెన్ని, సారథి, సహా మరో 20 మంది మిత్రులు ఉన్నారు.

## పేకాట కేసులో నలుగురి అరెస్ట్

ఎదులాపురం, ఏప్రిల్ 11: ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాటాడుతున్న నలుగురిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. శాంతినగర్ కాలనీలో పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పేకాటాడుతున్న నలుగురిని పట్టుకున్నారు. వీరి నుంయి రూ.760తోపాటు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

## వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

ఎదులాపురం, ఏప్రిల్ 11 : వేసవిలో వడదెబ్బలు తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారులకు వేసవి రుగ్మాతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి అబ్దుల్ వసే వైద్యులకు ఈ విషయమై అవగాహన కల్పించారు. అదే విధంగా ఎన్సీడీ కార్యక్రమాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్‌డీడీ అధికారి డాక్టర్ శ్రీధర్, క్షయ నివారణ అధికారి సుమలత, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనుల పరిశీలన

నర్సాపూర్(జీ), ఏప్రిల్ 11 : నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ) మండలంలోని నందన్ గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 32 ఇండ్లకు గాను 8 ఇండ్లను కొలతలు చేశారు. మిగిలిన 24 మంది లబ్ధిదారులను ప్రోత్సహించడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ మాట్లాడుతూ లబ్ధిదారులు పలు సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ ఉన్నారు.

## పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి

నార్నూర్, ఏప్రిల్ 11: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని సీపీఎం గాదిగూడ మండల కార్యదర్శి కోట్నాక్ సక్కు డిమాండ్ చేశారు. శుక్రవారం గాదిగూడ మండలం రూపాపూర్ ప్రధాన రహదారిపై ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యిని పెట్టి మహిళలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో కోరేంగ సుకట్‌వారావ్, నగేశ్, గంగారాం, లింగు, శాంతాబాయి, అర్జుబాయి, సోంబాబాయి, తులసి, సీతారాం, నగేశ్, భీంరావు, జ్యోతి రామ్ తదితరులున్నారు.

## పూలే సేవలు చిరస్మరణీయం



తాంసి: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భైంసా: పూలేకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్/బేల/తాంసి/బోథ్/గుడిహత్నూర్/బజార్‌హత్నూర్/భీంపూర్/తలమడుగు/ఉట్నూర్‌రూరల్/ఇంద్రవెల్లి/నార్నూర్/భైంసా/ముథోల్/బాసర/తానూర్/ఖానాపూర్/ఖానాపూర్‌రూరల్/కడెం/దస్తురాబాద్/ ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, సంఘ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీలు, సంఘాల సంస్థలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ముథోల్‌లో జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో భైంసాలో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, ఖానాపూర్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, ఉట్నూర్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, బాసర ఆర్జీయూకేటీలో వీసీ గోవర్ధన్ ఓఎస్‌డీ మురళీదర్శన్, ఏవో రణధీర్ పాల్గొన్నారు.



ఖానాపూర్: నివాళులర్పిస్తున్న ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్

## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, ఏప్రిల్ 11 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్(బీ) గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 30వ తేదీన రైతులు తనను కలిసి తమ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కు తెలిపినట్లు పేర్కొన్నారు. జొన్న పండించిన రైతులు తీసుకువచ్చి కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, డాక్టర్ సంధ్య రాణి, సురేందర్ యాదవ్, అబూద్, పోశెట్టి, అశోక్ రెడ్డి, గడ్డల నారాయణ, సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ భూమిపూజకు ఆహ్వానం

నేరడిగొండ, ఏప్రిల్ 11 : ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని వామన్‌నగర్ గ్రామస్తులు శ్రీ నారాయణ బాబా ఆలయ నిర్మాణ భూమి పూజకు శుక్రవారం నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 13 ఆలయ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కుభీర్, ఏప్రిల్ 11: బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తి, హన్మకొండలో నిర్వహించనున్న ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రేకుల గంగాచరణ్, మాజీ వైస్ ఎంపీపీ మోహియుద్దీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కుభీర్ నుండి భైంసా పట్టణంలో జరిగే సన్నాహక సమావేశానికి వెళ్తూ వారు మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, డాక్టర్ రాజన్న, మాజీ సర్పంచ్ గోరేకర్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నక్కలవాడలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్, ఏప్రిల్ 11: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని నక్కలవాడలో రేషన్ దుకాణంతో పాటు కొత్త వంతెన ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ సుభాష్ చందర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మల్లెపూల సుభాష్, వెంకటరమణ గౌడ్, భీమ బుచ్చన్న, మడావి భీమ్‌రావ్, మేడిచర్ల ప్రవీణ్, చిలుకూరు వెంకటరమణ ఉన్నారు.

## అంగన్‌వాడీ ఆయాలకు ఉద్యోగోన్నతులు కల్పించాలి



కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 11 : నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 నుంచి 10 ఏళ్లుగా ఆయాలుగా పని చేస్తున్న వారికి టీచర్లుగా ఉద్యోగోన్నతి కల్పించాలని కోరుతూ శుక్రవారం నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 ఏళ్ల సర్వీస్ ఉండి ఇంటర్ విద్యార్హత ఉన్న ఆయాలకు, పదేళ్ల సర్వీస్ ఉండి పదో తరగతి విద్యార్హత ఉన్న ఆయాలకు ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లలిత, ఉపాధ్యక్షురాలు లావణ్య, రమ్యశ్రీ, సరోజన పాల్గొన్నారు.

## ఐఎఫ్‌సీ విజయవంతం చేసేందుకు శిక్షణ కార్యక్రమం

ఎదులాపురం,ఏప్రిల్ 11 : పైలెట్ ప్రజావాణి ప్రాజెక్ట్‌లో భాగంగా ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ సెంటర్ల (ఐఎఫ్‌సీ) విజయవంతం చేసేందుకు ముందుగా శిక్షణ ఇస్తున్నామని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పైలెట్ ప్రజావాణి ప్రాజెక్ట్‌లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్‌లోని టీటీడీసిలో పీసా మొబలైజేషన్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండు నెలలు ఐఎఫ్‌సీ ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన మండల ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం విజయవంతంగా మండలాల్లో కొనసాగడం జరిగిందన్నారు. అదే తరహాలో ఈ నెల కూడ మండల ఐఎఫ్‌సీ విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఐఎఫ్‌సీలో కంప్యూటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. కిసాన్ మిత్ర, సీసీఐ, సీపీఎం, తదితర బృందాల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అవగాహన కల్పించి దరఖాస్తులు తీసుకోవాలని, దరఖాస్తులు గ్రామ లెవల్‌లో ఫైల్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ మిత్ర బృందం , తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరిట మోసం: ఇద్దరిపై కేసు

ఎదులాపురం, ఏప్రిల్ 11: రిమ్స్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి మోసగించిన ఇద్దరిపై వన్ టౌన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్‌లోని కోలిపూర కాలనీకి చెందిన మహేశ్వరి నర్స్ ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, రిమ్స్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న సోనితోపాటు గజ్జి రాజేశ్వర్ నమ్మించారు. దీంతో రాజేశ్వరి 2021లో గజ్జి రాజేశ్వర్ ఖాతాలో రూ.లక్ష, మళ్లీ రూ.40 వేలు వేసింది. అప్పటి నుంచి ఉద్యోగం ఇస్తామని మాయమాటలు చెబుతూ చివరికి ఇప్పించకపోవడంతో తన డబ్బులు తన కావాలని ఒత్తిడి చేయడంతో వారు డబ్బులు ఇవ్వలేదని రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోనితోపాటు గజ్జి రాజేశ్వర్‌పై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలి

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 11: ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్లను నిలిపివేసి శాంతిని నెలకొల్పాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. నిర్మల్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో శుక్రవారం ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే శాంతిచర్చలకు వచ్చి రాజ్యాంగపరమైన హక్కులు కాపాడుకోవాలని కోరారు. సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నూతన్‌కుమార్, ప్రజా సంఘాల నాయకులు రాజు, రాజన్న, రాంలక్ష్మణ్, గోవర్ధన్, జ్యోతి, గులాం దుర్యాని, పోశెట్టి, అజయ్, సంజీవ్ పాల్గొన్నారు.

## వేర్వేరు కారణాలతో నలుగురు ఆత్మహత్య

నర్సాపూర్ (జీ), ఏప్రిల్ 11 : నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ) మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సాయికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంపూర్ గ్రామానికి చెందిన ఆలకుంట రమేశ్ (28) కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడవపడేవాడు. భార్య ఆరు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. జీవితంపై విరక్తి చెంది రమేశ్ శుక్రవారం ఉదయం మద్యం మత్తులో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దులానికి ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఆలకుంట రుక్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### మద్యానికి బానిసై..

తలమడుగు, ఏప్రిల్ 11: తలమడుగు మండలంలోని ఉండం గ్రామానికి చెందిన అసర వెంకటి(26) వడ్డెర వృతి పని చేసేవాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజమ్మ తెలిపారు.

కుభీర్, ఏప్రిల్ 11: నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి(బీ) గ్రామానికి చెందిన పొనకంటి సాయినాథ్(46) జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..సాయినాథ్‌కు కూతురు, కుమారుడు ఉన్నారు. 15 రోజుల క్రితం కూతురు పొనకంటి రాణి ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లి పోయింది. ఎంత వెతికినా జాడ తెలియరాక పోవడంతో అప్పటి నుంచి మద్యానికి బానిసయ్యాడు, గురువారం ఇంటి నుంచి వెళ్లి పోయిన ఆయన తిరిగి రాలేదు. ఆయన కౌలుకు చేసిన చేనులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడు పొనకంటి బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### కడుపు నొప్పితో మహిళ ..

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 11: ఖానాపూర్ మండలంలోని చందునాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లచ్చునాయక్‌తండాకు చెందిన నాగవత్ నీలాబాయి గత ఏడాదిగా కడుపు నొప్పితో బాధపడుతుంది. గురువారం భర్త నరేశ్ తమ కొడుకుతో బంధువుల పెండ్లికి వెళ్లారు. నాగవత్ నీలాబాయి అదే గ్రామానికి చెందిన పరశురాం చేనులోకి కూలి పనులకు వెళ్లింది. వెళ్లిన ఆమె ఎవరు లేనిది చూసి గుడిసె కింద ఉన్న తెలియని పురుగుల మందు తాగి అక్కడే మృతి చెందింది. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతొ చేనులోకి వెళ్లి చూశారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెంబి ఎస్ఐ హన్మాండ్లు తెలిపారు.

## 11 మందిపై కేసు

జైనథ్, ఏప్రిల్ 11: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం సాంగ్వి గ్రామంలో పెన్‌గంగ నది నుంచి ఆదిలాబాద్‌కు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జైనథ్ సీఐ సాయినాథ్, ఎస్ పురుషోత్తం, పోలీస్ సిబ్బంది శివాజీ, నర్సింగ్, మనోజ్ కలిసి మూడు టిప్పర్లు, ఒక జేసీబీ వాహనాన్ని సీజ్ చేశారు. అట్టి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు గంగాధర్, షేక్ మోసిన్, వెంకటేశ్, సతీశ్, వాటి వాహనాల యజమానులు వంగల తిరుపతిరెడ్డి, రాకేశ్ రెడ్డి, కొండా లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ ఇట్టి ఇసుక సరఫరా చేయు వ్యక్తులు పెందూరు గణేశ్, పెందూర్ మాధవ్, నాగుల నరేశ్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

## వడదెబ్బతో గిరిజన రైతు మృతి

భీంపూర్, ఏప్రిల్11: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం కరంజి(టి) గ్రామానికి చెందిన వెట్టి పురుషోత్తం (40) వడదెబ్బ లక్షణాలతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. భార్య లక్ష్మి, కుటుంబసభ్యుల కథనం ప్రకారం .. గురువారం పురుషోత్తం గురువారం పగలంతా చేనులో పని చేసి ఇంటికి వచ్చాడు. ఎండ తీవ్రతకు వాంతులు, విరేచనాలు చేసుకుంటూ ఉండగా కుటుంబీకులు స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించారు. మండల కేంద్రం నుంచి సరిహద్దు గ్రామం కరంజి(టి) వరకు 40 కిలోమీటర్ల రోడ్డు బాగా లేకపోవడంతో 108 ఆలస్యం అవుతుందని భావించి రాత్రి 11 గంటల సమయంలో ప్రైవేట్ వాహనంలో సమీపంలో మహారాష్ట్ర మాండ్వీలోని దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పురుషోత్తం మృతి చెందడంతో కరంజిలో విషాదఛాయలు అలుముకున్నాయి. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## అవసరం లేకుండా బయట తిరగవద్దు

ఎదులాపురం, ఏప్రిల్ 11 : అర్ధరాత్రి అనవసరంగా తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం అర్ధరాత్రి ఆపరేషన్ ఛబుత్రలో భాగంగా ఆదిలాబాద్‌లో తనిఖీలు నిర్వహించారు. వన్‌టౌన్, టూటౌన్ పరిధిలో అనవసరంగా బయట ఉన్న 150 మంది యువకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. తదుపరి యువతను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.

## స్కానింగ్ కేంద్రాలు తనిఖీ

ఎదులాపురం, ఏప్రిల్ 4 : లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లోని గజానన్ మల్టీస్పెషాలిటీ దవాఖాన, మమత నర్సింగ్ హోమ్ స్కానింగ్ కేంద్రాలను శుక్రవారం తనిఖీ బృందం సభ్యులు తనిఖీ చేశారు. కేంద్రాలకు అగ్నిమాపక పరికరాల పని తీరును వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ బృందంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ క్రాంతి, మిషన్ కోఆర్డినేటర్ యశోద, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సర్వసతి, కానిస్టేబుల్ వైష్ణవి ఉన్నారు.

## కొనసాగుతున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

బాసర, ఏప్రిల్ 11 : నిర్మల్ బాసర ఆర్జీయూకేటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన కార్యక్రమం కొనసాగుతుంది. తమ డిమాండ్ల సాధనకు నిర్వహిస్తున్న నిరసనలో భాగంగా శుక్రవారం సహపంక్తి భోజనాలు చేశారు. వీరి నిరసనకు యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ అసోసియేషన్ సభ్యులు, మెంటర్ అసోసియేషన్ సభ్యులు మద్దతు పలికారు. ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ వీరి నిరసనకు మద్దతు పలికి వారితో పాటు బైఠాయించారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లున్నారు.